జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
బుధవారం | 10 | జూన్ | 2026 ◆ పేజీలు : 5



# కల్లూరు ప్రభుత్వ హాస్పటల్ వైద్యుడికి జాతీయ గుర్తింపు



**కల్లూరు, జూన్ 09, ప్రజాజ్యోతి :** ఖమ్మం జిల్లా కల్లూరు ప్రభుత్వ వైద్యశాలలో జనరల్ సర్జన్ గా పనిచేస్తున్న డాక్టర్ బి. రమేష్ కు గ్రామీణ ప్రాంత ప్రజలకు అందిస్తున్న విశేష సర్జరీ సేవలను జాతీయ స్థాయి గుర్తింపుతో జిబ్రాన్ ఫౌండేషన్ ద్వారా ప్రతిష్టాత్మక డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఇన్స్పిరేషనల్ అవార్డు– 2026 లభించింది. డాక్టర్ రమేష్ కల్లూరు ప్రభుత్వ ఆస్పత్రిలో సత్యాధునిక సర్జరీలు నిర్వహిస్తూ పేద రోగులకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని తక్కువ ఖర్చుతో అందించడంతోపాటు త్వరగా కోలుకునే విధంగా వందలాది శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేశారు. డాక్టర్ రమేష్ మాట్లాడుతూ

మిగతా 2 లో...



# ప్రజా నమ్మకమే ఈ ప్రభుత్వ బలం

**మీడియా సమావేశంలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజా సంక్షేమమే పరమావధిగా పని చేస్తోందని, ప్రజల్లో ప్రభుత్వంపై ఉన్న నమ్మకం, విశ్వాసానికి పాలేరు నియోజకవర్గంలో నిర్వహించిన 'ప్రజా దర్బార్' విజయవంతం కావడమే నిదర్శనమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఖమ్మంలోని ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘు రామ్ రెడ్డితో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం మూడో సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా చేపట్టిన 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ జూలై 12 నాటికి పూర్తి కాబోతోందని వెల్లడించారు.14 క్లస్టర్లలో వెల్లువెత్తిన జనసందోహం.. 24వేల పైచిలుకు

మిగతా 2 లో...

# గోదావరి జలాలతో పాలేరు పునీతమవుతుంది



**రూ.20 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం**

**పక్క రాష్ట్రాల వారు తెలంగాణలో పంటలు అమ్ముకుంటున్నారు**

**డీసీసీబీ బ్రాంచి ని ప్రారంభించిన మంత్రులు శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు**

**నేలకొండపల్లి, జూన్ 9 ప్రజాజ్యోతి :** సాగర్, భక్తరామదాసు, గోదావరి జలాలతో పాలేరు నియోజకవర్గం పునీతమవుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండలంలోని చెరువుమాధారం డీసీసీబీ బ్రాంచిని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు కలిసి ప్రారంభించారు. సందర్భంగా ఆయన ప్రసంగించారు. రాష్ట్రంలోనే పాలేరు నియోజకవర్గం కు ఉన్న నీటి వనరులు ఏక్కడా లేవన్నారు. ఏడాదిలోనే పాలేరు కు గోదావరి జలాలు వస్తాయన్నారు. రైతులను బాధపెట్టిన – వారు నేడు సీఎం రేవంత్రెడ్డిని విమర్శిస్తున్నారని అన్నారు. రైతులకు రూ.20 వేల కోట రుణమాపీ చేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు. పక్కా రాష్ట్రాలలో మొక్కజొన్నలు

మిగతా 2 లో...

# రైతులకు మరింత చేరువగా సహకార బ్యాంకింగ్

- మంత్రులు పొంగులేటి, తుమ్మల...
- కరుణగిరి, చెరువు మాదారం నూతన డీసీసీబీ శాఖల ప్రారంభం...
- రూ. 20 వేల కోట్ల రుణమాఫీతో రైతులకు అండగా నిలిచాం..



**ఖమ్మం రూరల్ ప్రజాజ్యోతి :** రైతులు, స్వయం సహాయక సంఘా లు, గ్రామీణ ప్రజలకు బ్యాంకింగ్ సేవలను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి కరుణగిరి డిసిసిబి బ్రాంచిని వరంగల్ క్రాస్ రోడ్డులో, నేలకొండపల్లి మండలం చెరువు మాదారం

మిగతా 2 లో...

# ఇసుక అక్రమ రవాణాపై పోలీసుల ఉక్కుపాదం



**ముదిగొండ, జూన్ 9 (ప్రజాజ్యోతి)** మండలంలో చిరుమర్రి – సువర్ణాపురం ప్రాంతంలో అర్ధరాత్రి వేళ అక్రమంగా ఇసుక తరలిస్తున్న 16 ట్రాక్టర్లను పట్టుకున్న పోలీసులు.సీఐ మురళీ ఆదేశాల మేరకు ప్రత్యేక వ్యూహంతో ఆటోలో తమ సిబ్బందితో కలిసి సాధారణ ప్రయాణికుల్లా వెళ్లి నిఘా నిర్వహించిన ఎస్సై అశోక్. అక్రమార్కుల కదలికలను గమనించి ఇసుక రవాణా చేస్తున్నట్లు గుర్తించిన పోలీసులు.అక్రమార్కుల ఎత్తుగడలను తిప్పికొడుతూ తనదైన తెలివితేటలతో ఆపరేషన్ విజయవంతం చేసిన ఎస్సై అశోక్.రాత్రివేళల్లో సైతం అప్రమత్తంగా విధులు నిర్వహించిన పోలీసు సిబ్బంది కృషిని అభినందిస్తున్న స్థానికులు. అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు పోలీసులు ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా పట్టుబడిన ట్రాక్టర్లపై చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు ఉంటామని అన్నారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారెవరైనా ఉపేక్షించబోమని, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన సీఐ మురళీ

## గోదావరి జలాలతో పాలేరు పునీతమవుతుంది



(మొదటి పేజీ తరువాయి...)
కొనటం లేదని మన రాష్ట్రంలో అమ్ముకుంటున్నారని అన్నారు. పని చేసిన ప్రభుత్వం ను ఆశీర్వదిస్తే ప్రజలు బతుకులు బాగుంటాయన్నారు. రైతులు బీఆ ర్ఎస్, బీజేపీ పార్టీలను నమ్మే పరిస్థితి లేదన్నారు. ఈ సభలో రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లా డారు...ఒకప్పుడు సహకార సంఘాలు అంటే రైతులకు మాత్రమే పరిమితంగా ఉండేదన్నారు. ఇప్పుడు అవి వ్యాపార కేంద్రాలు గా మారాయన్నారు. జాతీయ బ్యాంకు ను మరిపించే విధంగా సహకార బ్యాంకులుగా పని చేస్తాయన్నారు. కోపరేటివ్ సెక్టార్ కు ప్రతీ ఒక్కరూ సహకరించటం వలనే వాటి పరిస్థితి బాగుం దన్నారు. రైతులు, స్వయం సహాయక సంఘాలు, గ్రామీణ ప్రజలకు బ్యాంకింగ్ సేవలను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటమే ప్రభుత్వ లక్ష్య మని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురా మిరెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, సీపీ సునీల్, మార్కెట్ కమిటి చైర్మన్ వెన్న పూసల సీతారాములు, నాయకులు కొడాలి గోవిందరావు, బచ్చలకూరి నాగ రాజు, ఈవూరి శ్రీనివాసరెడ్డి, దీరావత్ బాలాజీ, ధీరావత్ అశోక రాణి, రాధా కృష్ణమూర్తి ,కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మరింత చేరువగా సహకార బ్యాంకింగ్...

(మొదటి పేజీ తరువాయి...)
డిసిసిబి బ్రాంచిని చెరువు మాదారం గ్రామంలో మంత్రులు పొంగులేటి, తుమ్మల, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., సీపీ సునీల్ దత్ లతో కలిసి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సంద ర్భంగా మంత్రులు మాట్లాడుతూ...ప్రైవేట్, కమర్షియల్ బ్యాంకులతో పోటీగా డీసీసీబీ శాఖలు ఆధునిక ఆర్థిక సేవలు అందిస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. గత ఆర్థిక సంవత్సరంలో ఖమ్మం డీసీసీబీ రూ. 5 కోట్ల లాభాలను ఆర్జించిందని కలెక్టర్ పేర్కొన్నారు.

## కల్లూరు ప్రభుత్వ హాస్పటల్ వైద్యుడికి జాతీయ గుర్తింపు

(మొదటి పేజీ తరువాయి...)
ప్రభుత్వ వైద్యుడిగా ప్రజలకు సేవ చేయడమే నా కర్తవ్యం. ఈ అవార్డు నా బాధ్య తను మరింత పెంచింది అని తెలిపారు. ఈ అవార్డు రావడం పట్ల కల్లూరు ప్రజలు రోగులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ హస్పటల్ లోనే ఇలాంటి సేవలు అందడం పట్ల రోగులు హర్షం వ్యక్తం చేస్తు, ప్రభుత్వ వైద్యవ్యవ స్థపై నమ్మకం పెంచేలా డాక్టర్ రమేష్ సేవలు ఉన్నాయని స్థానికులు ప్రజాప్ర తినిధులు అభినందించారు.

## వైరా మున్సిపాలిటీ మురుగు కాలువ ప్రక్షాళనకు చర్యలు



**వైరా జూన్ 9 ప్రజా జ్యోతి** వైరా మున్సిపాలిటీ పరిధిలోని వాణి వివేకానంద స్కూల్ వెనుక భాగంలో ఉన్న డ్రైనేజ్ కాలువను మంగళవారం వైస్ చైర్మన్ కట్ల సంతోష్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ హెల్త్ అండ్ మెడికల్ అధ్యక్షులు కాపా ముర ళీకృష్ణ, ఎస్సై పుష్పాల రామారావు, మున్సిపల్ ఏఈ శ్రీమన్య మురుగు కాలువ పరిశీలించారు .ఈ సందర్భంగా కాలువలో ఉన్న వ్యర్థాలను తొలగించడంతో పాటు డ్రైనేజీ నీరు ఆగకుండా సాఫీగా పోయే విధంగా పనులు ఉండాలని అన్నారు. అనంతరం ఇందిరమ్మ కాలనీ వద్ద జరుగుతున్న ఫీల్డ్ కార్యక్రమాన్ని వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాదినేని దుర్గాప్రసాద్, కొల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా నమ్మకమే ఈ ప్రభుత్వ బలం

(మొదటి పేజీ తరువాయి...)
దరఖాస్తులు పాలేరు నియోజకవర్గాన్ని 14 క్లస్టర్లుగా వర్గీకరించి, గత 25 నుండి 30 రోజులుగా 'ప్రజల వద్దకే ప్రభుత్వం' అనే నినాదంతో ప్రజా దర్బార్ నిర్వ హించినట్లు మంత్రి తెలిపారు. సోమవారంతో ఆఖరి విభాగం పూర్తయిందని, ఈ కార్యక్రమాల ద్వారా దాదాపు 25వేల మంది ప్రజలను తాను వ్యక్తిగతంగా కలిసి, వారి సమస్యలను స్వయంగా కళ్లారా చూసి, చెవులారా విన్నానని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రజా దర్బార్ లో పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుండి మొత్తం 24వేల పైచిలుకు దరఖాస్తులు వచ్చాయన్నారు. అందులో అత్యధికంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం 11,000 అర్జీలు, ఆసరా పింఛన్ల కోసం 5,200 అర్జీలు అందినట్లు వివరించారు. అలాగే గృహజ్యోతి పథకం దరఖాస్తులతో పాటు అంతర్గత రహదా రులు, మురుగు కాలువలు, తాగునీరు వంటి స్థానిక సమస్యలపై కూడా ప్రజలు పెద్ద ఎత్తున వినతులు సమ ర్పించారని చెప్పారు. భూ భారతి చట్టంతో సాదాబైనా మాల సమస్యకు శాశ్వత పరిష్కారం. గత ప్రభుత్వం ధరణి చట్టం తెచ్చే ముందు సాదాబైనామాల అప్లోడ్ కు అవకాశం ఇచ్చి, ఆ తర్వాత చట్టంలో చేర్చకుండా రైతులను గాలికి వదిలేసిందని మంత్రి మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న 9,26,000 సాదాబైనామా దరఖాస్తుల సమస్యను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృ త్వంలోని మంత్రి మండలి నిబంధనలను సవరించిం దని తెలిపారు. గతంలో భూమి అమ్మిన వారి సమ్మతి కూడా కావాలనే నిబంధన ఉండేదని, కానీ రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, అమ్మిన వారి సమ్మతి అవసరం లేకుండా నిబంధనలు మార్చామ న్నారు. ఇప్పటికే ఐదున్నర లక్షల దరఖాస్తులను గుర్తించి నోటీసులు ఇచ్చామని, మిగిలిన వాటికి మరో 15 రోజుల్లో నోటీసుల ప్రక్రియ పూర్తవుతుం దని, చట్టప్రకారం 30రోజుల నోటీసు గడువు తర్వాత అర్హులైన అన్ని సాదాబైనామాలను పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు.ఆధునిక డిజిటల్ సర్వే.. సాగులో ఉన్న వారికే భూమి పట్టాలు. తరతరాలుగా భూమి సాగులో ఉన్నా పట్టా పుస్తకాలు రావట్లేదని ఆవేదన చెందుతున్న రైతుల కోసం రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతగా ప్రతి జిల్లాలో 70 రెవెన్యూ గ్రామాలను ఎంపిక చేసి ఆధునిక భూ సర్వే నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. పాలేరు నియోజ కవర్గంలోని తిరుమలాయపాలెం మండలం కాకర వాయి గ్రామంలో ఇప్పటికే ఈ సర్వే విజయవం తంగా పూర్తయిందన్నారు. క్షేత్రస్థాయిలో సాగులో ఉన్న వారికే పట్టా పుస్తకాలు ఇస్తూ, లేని వారివి రద్దు చేసే చట్టాన్ని తెచ్చామని, ప్రజా దర్బార్ లో వచ్చిన 4,300 భూ సమస్యల దరఖాస్తుల్లో దాదాపు 2,300 అప్లికేషన్లను ప్రత్యేక కార్యాచరణ ద్వారా త్వరలోనే పరిష్కరించబోతున్నామని స్పష్టం చేశారు. అలాగే ప్రభుత్వ అవసరాల కోసం కొంత భూమి సేకరిస్తే ఆ సర్వే నెంబర్ మొత్తం నిషేధిత జాబితాలో పెట్టే పాత విధానాన్ని సవరించి, పట్టా భూములను ఆ నిషేధిత జాబితా నుంచి తొలగించే ప్రక్రియను దాదాపు పూర్తి చేశామన్నారు.నిర్ణీత కాలపరిమితిలోగా గృహాలు, ఇళ్ల స్థలాల కేటాయింపు ప్రజా దర్బార్ లో వచ్చిన అర్జీలను పరిష్కరించడానికి అధికారుల యంత్రాం గాన్ని విభజించి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు.రెవెన్యూ సమ స్యల పరిష్కారానికి కనీసం 45 రోజుల సమయం పడుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి అర్హులైన వారి దరఖాస్తులను విడతలవారీగా అందజే స్తామని, అలాగే ఇళ్ల స్థలాల కోసం 1,500మంది దర ఖాస్తు చేసుకున్నారని చెప్పారు. గతంలో వైఎస్ రాజ శేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇళ్ల స్థలాల కోసం సేకరించిన భూములను గుర్తించాలని అధికారులను ఆదేశించామని, ఎక్కడైతే నివాసానికి యోగ్యమైన ప్రభుత్వ స్థలాలు ఉన్నాయో వాటిని సేక రించి రాబోయే కొద్ది రోజుల్లో ఇళ్ల స్థలాల సమస్యను కూడా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.ప్రతిపక్షాల బురదజల్లే రాజకీయాలను తిప్పికొట్టిన ఓటర్లు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ప్రజాప్రతిని ధులు,పదేళ్లు దొరపాలన సాగించిన మాజీ మంత్రులు రాజకీయ దురుద్దేశంతో, స్వలాభం కోసం ప్రభుత్వంపై బురదజల్లుతున్నారని, వారి మాటల్లో ఎలాంటి నిజం లేదని మంత్రి కొట్టిపారే శారు. ప్రతిపక్షాలు చేసే విమర్శల్లో ప్రజలకు ఉపయో గపడే న్యాయమైన అంశాలు ఉంటే పంతాలకు పోకుండా సానుకూలంగా తీసుకుని తక్షణమే పరిష్క రిస్తామని చెప్పారు. ప్రజా దర్బార్ కు వచ్చిన ప్రజలు కేవలం కాంగ్రెస్ శ్రేణులు మాత్రమే కాదని,అన్ని పార్టీలకు చెందిన పేద ప్రజలు ప్రభుత్వంపై పూర్తి నమ్మకంతో వచ్చారని మంత్రి అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా ఈ ప్రభుత్వం ఖచ్చి తంగా మా సమస్యలు తీరుస్తుందనే అచంచల విశ్వాసం ప్రజల్లో కనిపించిందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, ఉప ఎన్నికలు ఏవైనా సరే ఓటరు స్పష్టమైన తీర్పుతో ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించడా నికి సిద్ధంగా ఉన్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# చొప్పకట్లపాలెంలో బడిబాట కార్యక్రమం




- పాల్గొన్న సర్పంచ్ అశ్విని, ఉప సర్పంచ్ పల్లా కొండలరావు
- ప్రభుత్వ పాఠశాల గొప్పదనం వివరిం చిన హెడ్మాస్టర్ ప్రసాద్, టీచర్ అనిత
- ఫలితాల్లో బోనకల్ మండలంలో ప్రభుత్వ విద్యార్థులదే పై చేయి
- ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముదిగొండ కృష్ణ ప్రసాద్

**బోనకల్, జూన్ 9 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామంలో మంగళవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ప్రైవేటు పాఠశాలకు వెళ తున్న విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించా లని సర్పంచ్ కాటేపల్లి అశ్విని శేఖర్, ఉప సర్పంచ్ పల్లా కొండలరావు, వార్డు సభ్యులు విజ్ఞప్తి చేశారు. 22 మంది విద్యార్థులు ఈ ఏడాది ప్రైవేటు స్కూల్ మానేసి ప్రభుత్వ పాఠశాలలో చేరతామని హామీ ఇచ్చారు. బుధ వారం కూడా మిగిలిన విద్యార్థుల తల్లిదండ్రులను కలవాలని నిర్ణయిం చారు. చొప్పకట్లపాలెం ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ ముదిగొండ కృష్ణ ప్రసాద్, టీచర్ దుండేటి అనిత ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యా ర్థులకు కలిగే ప్రయోజనాలను తల్లి దండ్రులకు వివరించారు. ప్రస్తుతం 38 మంది మాత్రమే విద్యార్థులు ఉన్నారనీ, మండలంలో తమ స్కూల్ అన్నింటా మెరుగ్గా ఉందన్నారు. బిల్డింగ్స్, ఆట వస్తువులు, విశాలమైన ఆట స్థలం, ఉచితంగా ఇంగ్లీష్ మీడియం విద్య, మధ్యాహ్న భోజనం, స్నాక్స్ ఇస్తున్నట్లు చెప్పారు. ఈ ఏడాది నుంచి చొప్పకట్లపాలెం గ్రామంలో ప్రీ ప్రైమరీ స్కూల్ ప్రారం భం అవుతోంది. ఒక టీచర్, ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. టీచర్ కి ఇంటర్మీడియట్, ఆయాకు పదో తరగతి విద్యార్హతలు ఉండి మండల విద్యా శాఖ అధికారికి దరఖాస్తు చేసుకోవాలని సూచిం చారు. పాఠ్య పుస్తకాలు, భోజనం లతో పాటు ఈ ఏడాది నుంచి ఉచి తంగా బ్రేక్ ఫాస్ట్ సదుపాయం అందు బాటులోకి వచ్చిందన్నారు. ఎడ్యుకే షన్ కిట్, యూనిఫారం, షూ, టై అందిస్తారన్నారు. ప్రభుత్వ పాఠశా లల్లో చదివే విద్యార్థులే సమగ్రంగా మనో వికాసం కలిగి ఉంటున్నారని అన్నారు. ఈ ఏడాది మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యా ర్థులే మంచి ఫలితాలు సాధించిన విష యాన్ని తల్లిదండ్రులకు గుర్తు చేశారు. విద్యార్థులకు న్యాయం జరగ కపోతే ప్రతి నెలా జరిగే పేరెంట్స్-టీ చర్స్ మీటింగ్ (పి.టి.ఎం) లో ప్రశ్నించే అవకాశం, అధికారం పేరెంట్స్ కి ఉందన్నారు. అన్ని అంశాల్లో శిక్షణ పొందిన ఉపాధ్యా యులు ఉంటారనీ ప్రైవేటు స్కూల్ లో ఎవరు, ఎలా బోధన చేస్తున్నారో కూడా పేరెంట్స్ గమనించాలి. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బండి జయమ్మ, జెడ్.పి.హెచ్.ఎస్ చిరునోముల ఉపాధ్యాయులు షేక్ ముంతాజ్, కె.వెంకటేశ్వర్లు, ఎం.తి రుపతిరావులతో పాటు క్లై సంస్థ బాధ్యులు అరుణ, వార్డు సభ్యులు బోయినపల్లి లక్ష్మి, కొండేటి అప్పా రావు, మాజీ సర్పంచ్ శ్రీలక్ష్మి, మాజీ వార్డు సభ్యులు ఆవుల నాగేశ్వరరావు, తన్నీరు హనుమంతరావు, మల్టీ పర్పస్ వర్కర్స్ బోయన సుధాకర్, దరిశ రాము పాల్గొన్నారు.

## చింతకాని గ్రామ చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ నియామకం



**చింతకాని జూన్ 09 ప్రజాజ్యోతి :** చింతకాని గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలిచిన శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ అభివృద్ధి, పరిపాలనను మరింత బలోపేతం చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు ఆదేశాల మేరకు మరియు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశాల తో చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు ప్రోత్సాహంతో గ్రామ శాఖ అధ్యక్షుడు అబ్దుల్ మసీద్ సహకారంతో చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీని నియమిస్తూ ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఆలయ కమిటీ చైర్మన్‌గా శ్రీ ఎండపల్లి శ్రీనివాసరావుని ధర్మకర్తలుగాకొమ్మినేని రామారావు,బండి తిరపయ్య, పెద్ద గౌండ్ల వెంకటనారాయణ, తూము బిక్షం, పగిడిపల్లి నవత, కోడవ కంటికంటి రాంబాబు, నియమించడం పట్ల గ్రామ ప్రజలు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ధర్మకర్తల నియామకంతో ఆలయ పరిపాలన మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా కొనసాగుతుందని భక్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ పుణ్యక్షేత్రంలో నిత్యపూజలు, ఉత్సవాలు, ధార్మిక కార్యక్రమాలు, ఆలయ అభివృద్ధి పనులు మరింత వేగవంతం కావడానికి ఈ కమిటీ కృషి చేయనుంది. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, ఆలయ ఆస్తుల పరిరక్షణ, ఆధ్యాత్మిక కార్యక్రమాల విస్తరణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనుంది.తెలంగాణ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి, సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు కట్టుబడి ఉందని ఈ నియామకాల ద్వారా మరోసారి స్పష్టమైంది.

## ఇన్స్ట్రక్టర్స్ కు 167, ఆయా లకు 79 దరఖాస్తులు



**నేలకొండపల్లి, జూన్ 9 ప్రజాజ్యోతి :** పూర్వ ప్రాథమిక పాఠశాల లో పని చేసేందుకు ఇన్స్ట్రక్టర్స్ కు మరియు ఆయా పోస్టుల భర్తీ కి దరఖాస్తులు స్వీకరణ పూర్తి చేసినట్లు నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు పేర్కొన్నారు. మండల విద్యా వనరుల కేంద్రంలో మంగళవారం విలేకర్ల సమావేశం ను నిర్వహించారు. మండలం లోని ఆరు పాఠశాల కు, దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ఇన్స్ట్రక్టర్స్ కు 167, ఆయా పోస్టులకు 79 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. దరఖాస్తులను పరిశీలించిన తరువాత బుధవారం త్రీమేన్ కమిటి తహాశీల్దార్, ఎంపీడీఓ, యంఈవో లు అర్హత కలిగిన వారి జాబితా ను జిల్లా అధికారులకు పంపించనున్నట్లు తెలిపారు. రాయగూడెం లో టీచర్స్ కు –19. ఆయా లకు 12, చెరువుమాధారం లో టీచర్ కు 28. ఆయా కు 11. పైనంపల్లి టీచర్లు కు '22. ఆయా కు 10. సింగారెడ్డిపాలెం టీచర్ కు 64. ఆయా కు 27, బైరవునిపల్లి లో టీచర్ కు15, ఆయా కు 5, నాచేపల్లి లో టీచర్ కు 19, ఆయా 14 మంది దరఖాస్తులు చేసినట్లు తెలిపారు.

## అధికారుల నుంచి ఓటర్ మ్యాపింగ్ సర్వే ప్రక్రియ వివరాలను అడిగి తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి



**చింతకాని జూన్ 09 ప్రజాజ్యోతి :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఓటర్ మ్యాపింగ్ సర్వేలో భాగంగా మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామ పంచాయతీ ఆఫీసులో అధికారులతో కలిసి ఈ సర్వే ప్రక్రియ వివరాలును మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్, మరియు బిఎల్ ఒ,లు జోన్ ఇన్చార్జిలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో...గ్రామ సర్పంచ్ గాదె నాగలక్ష్మి,ఉప సర్పంచ్ గాదె రామారావు,పంచాయతీ కార్యదర్శి ,గ్రామ అధ్యక్షులు తూము అంజయ్య,జోనల్ ఇంచార్జ్ ఆలస్యం బసవయ్య,షేక్ ఖాసీం,తూము కోటేశ్వరావు, టి యాదయ్య,కే సీతారామయ్య,సిహెచ్ సత్యం,కొర్లపాటి అంజయ్య,బి చిన్నపుల్లయ్య,పి శ్రీనివాస్,గ్రామ పెద్దలు,మొక్కలు,పాలుగోన్నారు.

## వంటగ్యాస్,పెట్రోల్,డీజిల్,నిత్యవసర సరుకులు ధరలు తగ్గించాలి

- జూన్ 10 వ తేదీ కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా జయప్రదం చేయండి.
- సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు షేక్.రంజాన్ బి



**వేంసూరు జూన్ 9 ప్రజాజ్యోతి** కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలతో పాటు నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలని సిపిఐ ఆధ్వర్యంలో జూన్ 10 వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు ఖమ్మం కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా జయప్రదం చేయాలని,సిపిఐ ఖమ్మం జిల్లా కౌన్సిల్ సభ్యురాలు ఎస్కే.రంజాన్ బి కోరారు.వేంసూర్ లోని ఏకలవ్య నగర్ లో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ,వంట గ్యాస్,డీజిల్,పెట్రోల్ ధరల పెరుగుదలతో నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని,సామాన్యుల పరిస్థితి అగోమేగోచరంగా మారిందని,ధరలు తగ్గించే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు.అసలే పేదలు బతకటం కష్టంగా ఉంటే ధరల మీద ధరలు పెంచుతూ మోడీ ప్రభుత్వం పేదలపై భారాలు మోపటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.పెరిగిన ధరలకు నిరసనగా రేపు 10 వ తేదీ న జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఆమె కోరారు.ఈ సమావేశంలో వేంసూర్ శాఖా కార్యదర్శి ఎస్కె.లాల్ మహమ్మద్, వెంకటమ్మ, ఇట్టా.వెంకటేశ్వరావు, సీతమ్మ, మరియమ్మ, జమలమ్మ ,అన్నపూర్ణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## వ్య కా స జిల్లా 25 వ మహా సభలు

- పొన్నం వెంకటేశ్వరావు



**ముదిగొండ జూన్ 09 (ప్రజా జ్యోతి)** పోరాటాల పురిటి గడ్డ ముదిగొండ కేందంగా వెంకటాపురం గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా 25 వ మహాసభలు బుధవారం (10_06_2026 ) జరగనున్నాయి అని అట్టి మహాసభల విజయవంతం కొరకు ఆహ్వాన సంఘం పూర్తి ఏర్పాట్లు చేసిందని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరావు సిపిఎం రాష్ట్ర నాయకులు బండి రమేష్ తెలిపారు మంగళ వారం స్థానిక మచ్చ వీరయ్య భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 33 సంవత్సరాల తర్వాత ఈ గడ్డపై జిల్లా మహాసభలు జరగన్నునాయని ఇండ్లు ఇంటి స్థలాలు సాగు చేసుకునేందుకు వ్యవసాయ భూమి కావాలని సాగిన వీరోచిత పోరాటంలో 7గురు వ్యవసాయ కూలీలు వీర మరణం పొందిన నెల ముదిగొండ అని అన్నారు ప్రస్తుతం వ్యవసాయ కూలీలు రైతాంగ పనులలో స్వభావ తేడ ఉందని అన్నారు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో జనరల్ బాడీ గ్రూప్ మీటింగ్ ల ద్వారా మండల కమిటీ ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించినట్టు భూ పోరాట అమరుల స్థూపం మచ్చ వీరయ్య భవనం నూతన రంగులతో తోరణాలతో అలంకరణ చేయటం జరిగింది అని తెలిపారు ఉదయం 8 గంటలకు ముదిగొండ భూ పోరాట అమరుల స్థూపం వద్ద నుండి వెంకటాపురం రాయల కమలమ్మ ఫంక్షన్ హాళ్ వరకు జన ప్రదర్శన బహిరంగ సభ ఉంటుందని 11 గంటలకు మహాసభ ప్రారంభం అవుతుందని తెలిపారు ఇట్టి సభలలో ఖమ్మం మాజీ ఎంపీ మాజీ ఎమ్మెల్యే తమ్మినేని వీరభద్రం వ్య కా స ఆల్ ఇండియా జనరల్ సెక్రటరి బి.వెంకట్ రాష్ట్ర కార్యదర్శి ఆర్.వెంకట్రాములు ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్ ఇతర రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొంటారని తెలిపారు. మహాసభల విజయ వంతం కొరకు ఆహ్వాన సంఘం అధ్యక్షుడు రాయల వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు రాయల శ్రీనివాసులు కార్యదర్శి బట్టు పురుషోత్తం కోశాధికారి వేల్పుల భద్రయ్య విశేషంగా కృషి చేశారని తెలిపారు.

## పమ్మి రైతు వేదికలో ఏఈఓ లిఖితకు ఘన వీడ్కోలు సత్కారం



**ముదిగొండ జూన్ 9 (ప్రజా జ్యోతి )** ఇటీవల బదిలీ అయిన అగ్రికల్చరల్ ఎక్స్ టెన్షన్ ఆఫీసర్ (ఏఈ ఓ ) లిఖిత బదిలీ వీడ్కోలు సమావేశం పమ్మి రైతు వేదికలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు మరియు రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, రైతులు మాట్లాడుతూ.. పమ్మి మరియు న్యూ లక్ష్మీపురం క్లస్టర్ రైతులకు ఏఈఓ లిఖిత అందించిన విలువైన సేవలు, వ్యవసాయ మార్గదర్శకత్వం ఎప్పటికీ మరువలేనివని కొనియాడారు. క్లిష్ట సమయాల్లో సైతం రైతులకు అండగా ఉంటూ, వారి సంక్షేమం కోసం ఆమె పడిన తపన తమకు ఎంతో స్ఫూర్తినిచ్చిందని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.అనంతరం గ్రామంలో ఆమె అందించిన ఉత్తమ సేవలను అభినందిస్తూ.. న్యూ లక్ష్మీపురం మాజీ సర్పంచ్ వాకదాని కన్నయ్య మరియు ఇతర ప్రముఖులు ఆమెను శాలువాతో ఘనంగా సత్కరించి, ప్రత్యేక కానుకను అందజేశారు. కొత్త ప్రాంతంలో కూడా ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాకదాని చెన్నయ్య, మోరం రాము, బత్తుల నరేష్, కొట్టే శ్రీను, గుండెల మనోజ్, మాజీ వార్డు మెంబర్ మార్తి వీరయ్య, పమ్మి మరియు న్యూ లక్ష్మీపురం క్లస్టర్ పరిధిలోని రైతులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చింతకాని పి.హెచ్.సి నర్సింగ్ ఆఫీసర్ గా పోతగాని అనురాధ



**చింతకాని జూన్ 09 ప్రజా జ్యోతి :** తెలంగాణ ప్రభుత్వం వైద్యారోగ్య కుటుంబ సంక్షేమ శాఖలో చేపట్టిన బదిలీల్లో భాగంగా పోతగాని అనురాధ నర్సింగ్ ఆఫీసర్ గా మహబూబాబాద్ జిల్లా కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి, చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీ అయ్యారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి అల్తాఫ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## మైనర్ బాలిక ఘటన నిందితుడిని ఉరి తీయాలి





**నేలకొండపల్లి, జూన్ 9 ప్రజా జ్యోతి:** ఖమ్మం లో మైనర్ బాలిక పై దారుణంకు పాల్పడ్డ నిందుతుడిని బహిరంగంగా ఉరి తీయాలని నేలకొండపల్లి మండల బీజెపీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ఖమ్మం నడిబొడ్డులో దారుణం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి దుర్మార్గుడు ను పోక్సో కేసు కాకుండా:... వెంటనే ఉరి తీయాలని కోరారు. భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు పునారావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రాణపాయ స్థితిలో ఉన్న చిన్నారి కి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఆ కుటుంబం కు న్యాయ జరగకుంటే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు. బాలికలకు రక్షణ లేకుండా పోయిందని అగ్రహాం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మల్లేబోయిన గోవిందరావు, బాజా తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



**బోనకల్, జూన్ 9 (ప్రజా జ్యోతి):** ఆంధ్రప్రదేశ్ లోనే జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోనే వత్సవాయి మండలం మక్కపేట గ్రామం వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బోనకల్ మండల పరిధిలోని పెద్దబీరవల్లి గ్రామానికి చెందిన గొర్రె ముచ్చు ప్రమీల (38) మృతి చెందింది. మృతురాలికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రమీల తనకు తెలిసిన వారి మోటార్ సైకిల్ పై పెద్ద బీరవల్లి నుంచి జగ్గయ్యపేట వైపు మంగళవారం వెళ్తుంది. అయితే మక్కపేట వద్ద లారీని ఓవర టేక్ చేయబోతుండగా ప్రమీల లారీకి తగిలింది. దీంతో ఒక్కసారిగా ప్రమీల మోటార్ సైకిల్ నుంచి రోడ్డుపై పడటంతో లారీ వెనుక చక్రం ఆమెపై వెళ్ళింది. దీంతో ప్రమీల అక్కడకక్కడే మృతి చెందింది. కుమారుడు గొర్రె ముచ్చు పవన్ వత్సవాయి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అతని ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వత్సవాయి పోలీసులు తెలిపారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ " ఇష్టారాజ్యం" పై విచారణకు ఎంపీడీవో ఆదేశాలు

- "ప్రజా జ్యోతి" కథనానికి స్పందన
- స్పందించిన అధికారులు
- విచారణ నిర్వహించి నివేదికను పిడికి అందజేస్తాం
- ఈజీఎస్ ఏపీ డి రాఘువరపు రామకృష్ణ

**బోనకల్ , జూన్ 9 (ప్రజా జ్యోతి):** మండలంలో ఓ ఫీల్డ్ అసిస్టెంట్ ఇష్టారాజ్యం కథనంపై మండల ఎంపీడీవో రురావత్ రమాదేవి విచారణకు మంగళవారం ఆదేశించారు." ప్రజా జ్యోతి " దినపత్రికలో మంగళవారం ప్రచురితమైన "ఫీల్డ్ అసిస్టెంట్ ఇష్టారాజ్యం 'ఉపాధి హామీ కూలీలతో తన సొంత పొలంలో పనులు' ఈ కథనానికి ఈజీఎస్ ఏపిడి రాఘువరపు రామకృష్ణ, ఈజీఎస్ ఏపీవో బసవోజ్ కృష్ణకుమారి , ఎంపీడీవో రురావత్ రమాదేవి స్పందించారు. విచారణ అధికారులుగా ఈజీఎస్ ఏపీవో బసవోజు కృష్ణకుమారి, ఈసీ బండి సత్యనారాయణ లను నియమించినట్లు ఎంపీడీవో రురావత్ రమాదేవి తెలిపారు. ఏపీవో బసవోజు కృష్ణ కుమారిని ఫీల్డ్ అసిస్టెంట్ ఇష్టారాజ్యం పై వివరణ కోరగా మంగళవారం క్షేత్రస్థాయి విచారణకు వెళ్లినట్లు తెలిపారు. విచారణ నిర్వహించి నివేదికను పిడికి అందజేయనున్నట్లు ఏపీడి రామకృష్ణ తెలిపారు.

## మంత్రి పొంగులేటి నిర్వహించిన, చిట్ చాట్ కార్యక్రమంలో జర్నలిస్టుల సమస్యల కొరకు వినతిపత్రం ఇచ్చిన టిడబ్ల్యుజేఎఫ్ హెచ్ 2843 నాయకులు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** మంత్రి పొంగులేటి ఎస్.ఆర్ కన్వెన్షన్ హాల్ లో ప్రింట్, ఎలెక్ట్రానిక్ మీడియా పాత్రికేయులతో నిర్వహించిన, చిట్ చాట్ కార్యక్రమం లో టిడబ్ల్యూజేఎఫ్ హెచ్ –2843 యూనియన్ అధ్యక్షులు నాన బాల రామకృష్ణ, కార్యదర్శి అర్వపల్లి నగేష్ లు కలసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ,జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, సంక్షేమానికి బడ్జెట్ కేటాయింపు, చిన్న, మధ్య తరహా పత్రికల అడ్వర్టైజ్మెంట్స్ బిల్స్ బకాయిలు, ఎంపానల్మెంట్, కొత్త అక్రెడిటేషన్ కార్డుల కొరకు మాయొక్క జర్నలిస్టుల సమస్యలు చాలా రోజులుగా పెండింగ్ లో ఉన్నాయి.బడ్జెట్ లో జర్నలిస్టుల సంక్షేమానికి ఎటువంటి కేటాయింపులు లేవు. జర్నలిస్టుల సంక్షేమం, మరియు చిన్న, మధ్యతరహా పత్రికలు,పిరియాడికల్స్ పట్ల గత రెండేళ్లుగా ప్రభుత్వం చిన్నచూపు చూస్తుంది. సరైన అడ్వర్టయిజ్మెంట్స్ లేవు. ప్రభుత్వం ఇచ్చిన అడ్వర్టయిజ్మెంట్స్ కి బిల్స్ ఇవ్వడం లేదు. ఫలితంగా ప్రచురణకర్తలు తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో పడ్డారు.ప్రభుత్వ ప్రకటనలకు సంబంధించిన బిల్లులు గత రెండు సంవత్సరాలుగా ఇవ్వలేదు. పైగా గత కొన్ని నెలలుగా పిరియాడికల్స్ కు ప్రభుత్వం ఇచ్చే ప్రకటలు పూర్తిగా నిలిపివేశారు.ఒకవైపు ప్రభుత్వ ప్రకటనలు సరిగా లేక మరో వైపు పెండింగ్ బిల్లులు రాక అనేక చిన్న, మధ్య తరహా పత్రికలు, పీరియాడికల్స్ గత రెండేండ్లుగా తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి.



అదే విధంగా రాష్ట్రంలో అనేక చిన్న, మధ్యతరహా పత్రికలను ఎంపానల్మెంట్ చేయకుండా చాలా ఏళ్లుగా పెండింగ్ లో పెట్టారు. దీని వల్ల చాలా మంది పత్రికల నిర్వాహకులైన జర్నలిస్టులు ఆర్థిక భారం మోయలేక ఇబ్బందులు పడుతున్నారు.ఆర్ ఎన్ ఐ, పి ఆర్ జి ఐ అనుమతితో నడుస్తున్న పత్రికలకు ప్రభుత్వ ప్రకటనలు లేవు.కనీసం అక్రెడిటేషన్ కార్డులైనా ఇవ్వడం లేదు. కావున వెంటనే ఈ సమస్యలను పరిష్కరించి రాష్ట్రంలో చిన్న మధ్య తరహా పత్రికలను ఆదుకోవాలని కోరుతున్నాం.అదేవిధంగా జర్నలిస్టుల సంక్షేమానికి బడ్జెట్ లో నిధులు కేటాయించాలి.కేబుల్ ఛానల్ లకు అక్రెడిటేషన్లు జారీ చేసే విషయంలో స్పష్టత ఇవ్వలేదు. కేబుల్ ఛానల్ లకు పాత పద్ధతిలోనే అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చే విధంగా జీవో 252 ను సవరించాలి. ఇకపోతే జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వలేదు. అనేక రాష్ట్రాల్లో సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ ఇస్తుండగా మన రాష్ట్రంలో ఏ ఒక్క సీనియర్ జర్నలిస్టుకి పెన్షన్ ఇవ్వడంలేదు. రెండేళ్ళుగా జర్నలిస్టులకు కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వలేదు.పాత కార్డులకు ప్రతీ రెండు నెలలకోసారి స్టిక్కర్ వేస్తూ పొడిగిస్తున్నారు. కొత్త అక్రెడిటేషన్ కార్డుల జారీకి జీవో 252 విడుదలై మూడు నెలలైనా ఇంత వరకు కార్డులు ఇవ్వలేదు. పాత కార్డుల గడువు ఇంకో రెండు రోజులే ఉంది. అదే విధంగా జర్నలిస్టులకు ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో హెల్త్ కార్డులు ఇస్తామని ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చారు.అవి కూడా ఇంత వరకు లేవు. కావున సమస్యలను తమరు సానుకూలంగా పరిశీలించి ఈ సమస్యలను పరిష్కరించాలని కోరారు.పరిష్కరించాల్సిన సమస్యలు రాష్ట్ర బడ్జెట్ లో జర్నలిస్టుల సంక్షేమానికి రూ.100 కోట్లు కేటాయించాలి.చిన్న, మధ్య తరహా పత్రికలకు, పీరియాడికల్స్ కు రావాల్సిన అడ్వర్టైజ్మెంట్స్ బిల్లుల బకాయిలు వెంటనే చెల్లించాలి.రెగ్యులారిటీ ఉన్న చిన్న, మధ్య తరహా దినపత్రికలు,పీరియాడికల్స్ ను ఎంపానల్మెంట్ చేయాలి.చిన్న పత్రికలకు పెద్ద పత్రికలతో సమానంగా ప్రభుత్వ ప్రకటనలు రెగ్యులర్ గా విడుదల చేయాలి.రెగ్యులారిటీ ఉన్న చిన్న,మధ్య తరహా పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలి.RNI/PRGI రిజిస్ట్రేషన్ తో నడుస్తున్న ఎంపానల్మెంట్ లేని పత్రికలకు అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలి.కేబుల్ టీవీ ఛానల్ లకు పాత పద్ధతి లోనే అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి.జీవో 252 ను సవరించాలి.అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు ఇవ్వాలి.సుప్రీం కోర్టు తీర్పుతో సంబంధం లేకుండా జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలివ్వాలి.పదవీ విరమణ పొందిన సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ ఇవ్వాలి.జర్నలిస్టులకు కొత్త అక్రెడిటేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలి.ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇవ్వాలి అని ప్రతిపత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వేములకొండ రమేష్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ నల్ల రాకేష్ రెడ్డి,ఉపాధ్యక్షులు కందరబోయిన నాగకృష్ణ,మామిడాల కిరణ్, వంగపుంగమ గౌడ్, టీబీజేఏ జిల్లా కార్యదర్శి కాసోజు శ్రీధర్, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు అమరబోయిన ఉపేందర్, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ జిల్లా సంయుక్త కార్యదర్శి కరుణాకర్ సుదగాని, టిడబ్ల్యూజేఎఫ్ నగర అధ్యక్షులు గంటేల కుమార్, టీబీజేఏ నగర అధ్యక్షులు ఎలుగోటి వెంకట్,సహాయ కార్యదర్శి చిన్నంశెట్టి రాంబాబు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్,ఎలిశెట్టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బడి బాట తో కళకళలాడిన ఎర్రబోయిన పల్లి పాఠశాలలు

- 16 మంది విద్యార్థులు కొత్తగా చేరిక

**కల్లూరు, జూన్ 09 : ప్రజా జ్యోతి** ఈ రోజు కల్లూరు మండలం లోని పాత, కొత్త గ్రామాలలో విద్యా శాఖ ఆధ్వర్యంలో బాడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి. నివేదిత మాట్లాడుతూ ఏర్రబోయిన పల్లి గ్రామాల్లో ప్రాథమిక పాఠశాలల్లో 16 మంది విద్యార్థులు నూతనంగా ప్రవేశాలు పొందారు అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత గుణాత్మక విద్య తోపాటు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అలాగే గ్రామస్తులు అభ్యర్థుల మేరకు పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు కొనసాగేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పోట్రు శ్రీనివాసరావు ప్రత్యేక చొరవ చూపుతూ గ్రామంలోని బడి ఈడు కలిగిన ప్రతి విద్యార్థిని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు కృషి చేస్తారని తెలిపారు అలాగే భవిష్యత్తులో ప్రభుత్వ పథకాల ప్రయోజనాలలో ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు ప్రాధాన్యత కల్పించే దిశగా ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోట్రు శ్రీనివాసరావు, కొత్త ఎర్ర బోయినపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు నాగాంజలి, పాత ఎర్ర బోయినపల్లి పాఠశాల ఉపాధ్యాయులు బి. అశోక్, జి, తిరుపతమ్మ, మండల ఉపాధ్యాయులు కొడిసేన విజయ్ కుమార్, యార్నం అప్పారావు, నాగరాజు, అంగన్వాడి సిబ్బంది, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు అధికారులు పాల్గొన్నారు




## ముందు పాపను కాపాడుకుందాం.. నేనున్నా!

- ఖమ్మం ఘోరంపై మంత్రి పొంగులేటి తీవ్ర ఆవేదన
- బాధితురాలికి 'నిమ్స్'లో అత్యున్నత వైద్యం నిందితుడికి కఠిన శిక్ష తప్పదు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం నగరంలో బాలికపై జరిగిన అమానుష దాడి, హత్యాయత్నం ఘటనపై తెలంగాణ రెవెన్యూ ,గృహ నిర్మాణ ం, స మాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి, ఆవేదన వ్యక్తం చేశారు. సమాజం తలదించుకునేలా ప్రవర్తించిన ఆ కఠినాత్ముడిని చట్టపరంగా అత్యంత కఠినంగా శిక్షిస్తామని ఆయన స్పష్టం చేశారు.తల్లంపాడు గ్రామానికి చెందిన రేగళ్ల రమేశ్ కుమార్తెపై జరిగిన ఈ ఘాతుకం తనను తీవ్రంగా కలచివేసిందని,నిందితుడిపై తక్షణమే కఠిన చట్టాల కింద కేసు నమోదు చేయాలని పోలీసులను ఆదేశించారు.బాధితులకు పూర్తి అండ విషయం తెలిసిన వెంటనే మంత్రి పొంగులేటి బాధిత బాలిక తండ్రితో, స్థానిక సర్పంచ్‌తో ఫోన్ లో మాట్లాడి పరామర్శించారు.ముందు మన పాప ప్రాణాలను కాపాడుకుందాం,అధైర్యపడకండినేనున్నా అని ధైర్యం చెప్పారు.బాలికకు అత్యున్నత వైద్యం అందించడం కోసం తక్షణమే హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించాలని సూచించారు. పాప వైద్య ఖర్చులన్నింటినీ తానే భరిస్తానని,బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరిగేలా చూస్తానని మంత్రి పొంగులేటి భరోసానిచ్చారు.

# పంట అవశేషాలను కాల్చడం చట్టవిరుద్ధం రైతులు అలాంటి చర్యలకు పాల్పడవద్దు

- -జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, పంచాయతీ అధికారి రాంబాబు
- -తిరుమలాపురం గ్రామంలో వరి కొయ్యలను కాల్చిన రైతుకు 5 వేల రూపాయలు జరిమాన విధింపు
- -పంట అవశేషాల దహనంతో నేల సారం పర్యావరణం దెబ్బతింటాయి
- -భారీ స్థాయిలో పంట అవశేషాలను కాల్చితే రూ.25 వేల జరిమానా తప్పదు





**నేలకొండపల్లి, జూన్ 9 ప్రజా జ్యోతి:** పంట అవశేషాలను కాల్చడం చట్ట విరుద్ధమని రైతులు అలాంటి చర్యలకు పాల్పడవద్దని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు సంయుక్తంగా మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నేలకొండపల్లి మండలం తిరుమలాపురం గ్రామ పంచాయతీ పరిధిలో వరి కొయ్యలను (పంట అవశేషాలను) కాల్చినందుకు బి. క్రిష్ణా రావు అనే రైతుకు గ్రామ పంచాయతీ ద్వారా 5 వేల జరిమానా విధించినట్లు తెలిపారు.పంట కోత అనంతరం వరి మొక్కజొన్న పత్తి మిర్చి తదితర పంటల అవశేషాలను బహిరంగంగా కాల్చడం వల్ల పర్యావరణ కాలుష్యం పెరగడంతో పాటు భూమిలోని సేంద్రియ పదార్థాలు సూక్ష్మజీవులు నశించి భూసారం తగ్గిపోతుందని తెలిపారు. దీని ప్రభావం తదుపరి పంటల దిగుబడులపై ప్రతికూలంగా పడుతుందని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ పంట అవశేషాల దహనం వల్ల కలిగే నష్టాలను రైతులకు వివరిస్తున్నప్పటికీ కొంతమంది రైతులు ఇంకా ఈ చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు.రైతులు పంట అవశేషాలను కాల్చకుండా కంపోస్టు వర్మీ కంపోస్టు తయారీకి వినియోగించుకోవాలని అలాగే ఇంధనంగా ఉపయోగించే అవకాశాలు ఉన్నాయని వివరించారు. తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జిఓ ఎం ఎస్ నెం.27 పర్యావరణ అటవీ విజ్ఞాన సాంకేతిక శాఖ ఉత్తర్వుల ప్రకారం బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు పంట అవశేషాలను కాల్చడాన్ని పూర్తిగా నిషేధించినట్లు తెలిపారు. ఈ ఉత్తర్వుల మేరకు సాధారణ స్థాయిలో పంట అవశేషాలను కాల్చిన ప్రతి ఘటనకు 5 వేల పర్యావరణ పరిహారం (జరిమానా) విధిస్తారని భారీ స్థాయిలో వ్యర్థాలు లేదా పంట అవశేషాలను కాల్చినట్లయితే 25 వేల వరకు జరిమానా విధించే నిబంధన అమలులో ఉందని తెలిపారు. గ్రామ పంచాయతీలే ఇటువంటి ఘటనలపై పర్యావరణ పరిహారం విధించే అధికార సంస్థలుగా ప్రభుత్వం గుర్తించిందని పేర్కొన్నారు.రైతులు పంట అవశేషాలను కాల్చకుండా ప్రత్యామ్నాయ పద్ధతులు అనుసరించాలని లేని పక్షంలో చట్టప్రకారం జరిమానాలు విధించడంతో పాటు అవసరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ భూసార సంరక్షణ వ్యవసాయ ఉత్పాదకత పెంపు కోసం ప్రతి రైతు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వారు ఆ సంయుక్త ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# ఆర్యవైశ్య నూతన కార్యవర్గ ప్రమాణం

- హైదరాబాద్ సభకు మంత్రి తుమ్మలకు ఆహ్వానం



**కల్లూరు, జూన్ 09 : ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీన హైదరాబాద్‌లోని చంపాపేటలో రాష్ట్రస్థాయి ఆర్య వైశ్య ప్రజాప్రతినిధుల అభినందన సత్కారం, నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాల్సిందిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు సోమవారం ఆహ్వానించారు. దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలో మంత్రి తుమ్మలను కలిసిన ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చంద్రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దారా రమేష్, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉన్నారు. ఈ సందర్భంగా 12న జరిగే కార్యక్రమ వివరాలను మంత్రికి వివరించి, ఆర్యవైశ్య ప్రజాప్రతినిధులను సత్కరించడంతో పాటు నూతన రాష్ట్ర కార్యవర్గం ప్రమాణ స్వీకారం ఉంటుందని తెలిపారు. మంత్రి తుమ్మల సానుకూలంగా స్పందించినట్లు నాయకులు పేర్కొన్నారు.

# నిందితుడిని కఠినంగా శిక్షించాలి

- 12 ఏళ్ల బాలిక అత్యాచారం ఘటనపై ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సిటీ మైనార్టీచైర్మన్ ఎస్ కే అబ్బాస్ బేగ్ విచారకరం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం నగరంలో 12 ఏళ్ల బాలికపైబి జరిగిన అత్యాచారం ఘటనపై.వ్యక్తం చేశారు. ఇటువంటి సంఘటనలు చైతన్య వంతమైన సమాజం ఉన్న ఖమ్మంలో జరగడం బాధాకరమని ఆయన అన్నారు. బాధిత బాలిక తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటామని తెలిపారు. బాలిక కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేసి ఆదుకోవాలని, ఇంకా ఎవరైనా చేయాలంటే భయం రావాలా మహిళలకి రక్షణ ఇవ్వాలా రాను రాను సమాజం మరి చాలా ఖరాబ్ అయిత దినిందితుడిని అరెస్ట్ చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు.ప్రజల భద్రత ప్రభుత్వం కర్తవ్యంగా ఉండాలని సూచించారు.

# సమస్యల తీర్చాలని సింగరేణి జిఎం కి మెమోరాండం ఎల్.బి.హెచ్.ఎస్



**సత్తుపల్లి జూన్09(ప్రజా జ్యోతి)** ఎల్ బి హెచ్ ఎస్ (లంబాడి హక్కుల పోరాట సమితి) రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్, ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నందు నాయక్ ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి కుషాల్ నాయక్, పందు నాయక్ లు సింగరేణి జిఎం చింతల శ్రీనివాస్ రావు కు మెమోరాండం మంగళవారం అందించారు.సత్తుపల్లి మండలం, కిష్టారం ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ (కిష్టారం ఓసి లో బాంబ్ బ్లాస్ట్ ల వలన ప్రభావిత ప్రాంతంలో సింగరేణి ఓసి లు వస్తే మాకు నిరుద్యోగ సమస్యలు పోతాయని, స్థానికంగా అందరికీ ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఆశపడినప్పటికీ, వారికి నిరాశే ఎదురైంది. కానీ, ఓసి, బిసి కాంట్రాక్టర్ లు ఇతర రాష్ట్రాల నుండి కాంట్రాక్ట్ ఉద్యోగులను నియమించుకుంటున్నారు. వారితో రోజుకు 12 గంటలు పని చేయించుకుంటూ 24 గంటలలో కేవలం 2 మస్టర్ లతో పని చేయించు కుంటున్నారు. స్థానిక వర్కర్లు అయితే కార్మిక చట్టం ప్రకారం 8 గంటలు చొప్పున రోజుకు 3 షిఫ్ట్ లు పనిచేస్తారు. దీని వలన స్థానికంగా ఎక్కువ కుటుంబాలకు ఉపాధి లభించే అవకాశాలు ఉన్నాయి. దీనివలన వీరు కుటుంబాలను పోషించుకోవడానికి ఉపయోగపడుతుంది. కానీ, కాంట్రాక్టర్లు తమ లాభాల కోసం స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకుండా నష్టం కలిగిస్తున్నారు. కేవలం నామమాత్రంగా స్థానికులను కొందరిని మాత్రమె ఉద్యోగాలలో నియమించి వారినే చూపుతున్నారు. సింగరేణి సత్తుపల్లి ఏరియాలో బొగ్గు ఉత్పత్తి ప్రధానంగా ఉపరితల గనులనుంచే లభిస్తోంది, కావున సిఎస్ ఆర్ (కార్పొరేట్ సోషల్ రేస్పాన్సిబిలిటీ) పాలసీ కింద తక్షణమే ప్రభావిత పట్టణం, గ్రామాలను అభివృద్ధి చేయాలికావున, పై విషయానుసారము పైన తెలిపిన వివిధ అంశాలను పరిగణలోనికి తీసుకుని, కిష్టారం ఓసి-1ఒబి కాంట్రాక్ట్ దక్కించుకుని నిర్వహిస్తున్న కె.ఎల్.పి. ఎంటర్.ప్రైజెస్ వారు తమ లాభాపేక్ష కోసం పరిమితికి మించిన బాంబ్ బ్లాస్టింగ్ లు చేయించడం వలన కలుగుతున్న పర్యావరణ కాలుష్యం, ప్రజల అనారోగ్యాలు, ప్రభావిత గ్రామాలలో ఇండ్లు కూలిపోయే ప్రమాదాలు, వ్యవసాయ భూములు బీడు భూములుగా మారే ప్రమాదం మొదలైన నష్టాలను దృష్టిలో పెట్టుకుని తక్షణమే సదరు కె.యల్.పి ఎంటర్ ప్రైజెస్ కంపెనీ వారిపై తగు చర్యలు తీసుకోగలరని తమరిని వేడుకుంటున్నాము అని వినతి పత్రం సమర్పించారు.

# మైనర్ బాలికపై జరిగిన దారుణ సంఘటనకు తీవ్రంగా ఖండిస్తున్న మాజీ ఎమ్మెల్యే బానోతూ చంద్రావతి



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి** ఖమ్మం నగరంలో ఒక మైనర్ బాలికపై జరిగిన దారుణ ఘటన తీవ్రంగా కలిచివేసింది. ఒక వ్యక్తి అసభ్య ప్రవర్తనకు పాల్పడి,అనంతరం ఆమెను భవనం నుండి తోసివేయడం వంటి అమానవీయ చర్యకు పాల్పడినట్లు తెలిసింది. ఈ ఘటన సమాజాన్ని తీవ్రంగా కలచివేసే విషయం.బాధితురాలి పట్ల జరిగిన ఈ దారుణ చర్యను నేను తీవ్రంగా ఖండిస్తున్నాను.మైనర్ బాలికల భద్రత విషయంలో ఎలాంటి రాజీకి చోటు లేదు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవడం అత్యవసరం.ఈ కేసులో పోక్సో చట్టం కింద నిందితుడిపై కేసు నమోదు కావడం సముచితమైన చర్య.దోషికి చట్టం ప్రకారం అత్యంత కఠిన శిక్ష పడేలా వేగవంతమైన, నిష్పక్షపాత విచారణ జరగాలని నేను కోరుతున్నాను.బాధితురాలికి తక్షణ వైద్య సహాయం, మానసిక మద్దతు మరియు పూర్తి న్యాయం అందించాలి. ఆమె కుటుంబానికి ప్రభుత్వం, సంబంధిత అధికారులు అన్ని విధాలుగా అండగా నిలవాలి.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సమాజంలో అవగాహన పెంపొందించడం, మహిళల భద్రత కోసం చట్టాల కఠిన అమలు తప్పనిసరి అన్నారు.

# చింతకాని నూతన ఎస్ఐగా జి నరేష్ బాధ్యతలు




**చింతకాని జూన్ 09 ప్రజా జ్యోతి:** చింతకాని ఎస్ఐగా జి నరేష్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు ఇప్పటివరకు ఎస్ఐగా పని చేసిన వీరేందర్ హెడ్ క్వార్టర్ కు రిపోర్టు చేయవలసిందిగా సీపి ఆదేశాలు జారీ చేశారు నరేష్ ఇప్పటివరకు రఘునాథపాలెం ఎస్సైగా పనిచేస్తున్నారు. మంగళవారం బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ శాంతి భద్రత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ప్రజలంతా ధైర్యంగా సమస్యల విషయంపై తనని కలవచ్చు అన్నారు. అక్రమ ఇసుక రవాణా,రేషన్ బియ్యం వంటి అక్రమ వ్యాపారాలపై ఉక్కు పాదం మోపుతాను అన్నారు.

# టీటీడీకి విరాళం అందించిన యువనేత వేజండ్ల సాయి



**మధిర ప్రజా జ్యోతి** జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వేజండ్ల సాయికుమార్ ఏపీలో తిరుమల తిరుపతి దేవస్థానం నకు రూ.10,00,116 /- ల విరాళాలాన్ని అందించారు. ఈ మేరకు విరాళం డిమాండ్ డ్రాఫ్ట్ ను తిరుమలలోని డిప్యూటీ ఎక్స్ క్యూటివ్ అధికారి సిహెచ్ వెంకయ్య చౌదరి కి మంగళవారం ఆయన అందజేశారు. అతి చిన్న వయస్సులో పెద్ద మొత్తంలో శ్రీవారికి విరాళం అందించడం పట్ల సాయి కుమార్ ను ఆయన అభినందించారు. ఆధ్యాత్మిక చింతన కలిగిన రాజకీయనాయకులు పలువురికి ఆదర్శంగా నిలుస్తారని పేర్కొన్నారు, తిరుమల పురోగతికి సహకరించిన వారి భవిష్యత్తుకు శ్రీవారి ఆశీస్సులు తప్పనిసరిగా ఉంటాయన్నారు. తిరుమలకు రూ.10 లక్షలు ఆపైన విరాళం అందించిన దాతలకు సంవత్సరానికి 3 సార్లు ప్రత్యేక దర్శనానికి అవకాశం ఉంటుందని, శ్రీవారి శీఘ్ర దర్శనానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొంటారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా సాయి కుమార్ కు ఆయన శ్రీవారి ప్రత్యేక ప్రసాదంతో పాటు శేష వస్త్రాలను బహుకరించారు. ప్రజాసేవతో పాటు ఆధ్యాత్మిక చైతన్యం కలిగిన సాయికుమార్ హైందవ ధార్మిక ప్రచారం,సనాతన ధర్మ ప్రచారం వంటి కార్యక్రమాలలో ముందుంటారు. తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన జమలాపురం ఆలయానికి కూడా ఇతోధికంగా ఆర్థిక సహకారాన్ని అందించారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ ధర్మాన్ని కాపాడుకుంటేనే.. ఏదో ఒక రూపంలో ధర్మం మనల్ని కాపాడుతుందని,ఆధ్యాత్మిక మార్గదర్శకత్వంలో ముందుకుసాగితే వ్యక్తిగత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. తిరుమల లాంటి మహిమాన్వితమైన ఆలయానికి విరాళమివ్వడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు సాయికుమార్ తెలిపారు.